గుంటు సీ:

శ్రీ వీరభద్ర చౌడేశ్వరీ శతకము

13237



శ్రీ రస్తు.

# శ్రీ వీరభద్ర చా[illegible]డేశ్వరి

## [illegible]తకము.

కృతి

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

1913.

All Rights Reserved.

Second edition.

వెల { [illegible] బైండు 6 అణాలు.
క్యాలికో బైండు 10 అణాలు.

శ్రీరస్తు.

# శ్రీ వీరభద్ర చౌడేశ్వరీ గుంటసీస శతకము

జయ జగదుదయ విజయ విశ్వభవ
శుభ ప్రభవ ప్రమోదూత రాక్షస ఖ
మన్మథ విభవ ప్రమాదీచ ఆనంద
దుందుభి క్రోధన ధుర్ముఖక్షయ
సాధారణ విరోధి శార్వరి శుభకృతు
క్రోధి శ్రీముఖ విషు విరోధికృతు
ఈశ్వర బహుధాన్య హేవళంబి విళంబి
పార్థివ తారణ వ్యయ స్వభాను
మదిని సిద్ధార్థివగు నిన్ను మఱువనమ్మ
ధర్మద్రోణపురి జగదంబ తతనితంబ
చకిత పాంథులచెట్ట సజ్జనులకట్ట
భక్తజనములగుడి వీరభద్రచౌడి.

అవనీసురలకెల్ల ఆదిత్యవారము
క్షత్రియులకునెల్ల సౌమ్యవార
వైశ్యుల్లకెల్లను మంగళవారము
శూద్రులకెల్లను సోమవార

సగరిప్రౌఢా శతదశగ్రంధి ప్రేప తు
గ్గిలుల ప్రేగుడుజాము చలువపూట
ముద్దురాజులవారి ప్రొద్దుపుట్టెడుచోట
పాలపాటుల ప్రతిపవలుశేయ
సర్వానందపరీకుల సంధ్యావార్ప
ధర్మదోణపురి జగదంబ తత నితంబ
చకిత పాంథులచెట్ట సజ్జనులకట్ట
భక్తజనములగుడి వీరభద్రవాడి.

బ్రహ్మాండసజ్జన ప్రతిపద హార ద్వితీ
యాపాపకార్పితాయత తృతీయ
యాగపద్యాఖండ మాంజి, చతుర్థి సు
మేరువీణాపంచమీనషష్టి
సప్తర్షిమండల సప్తమీఫాల శ
శాంకాష్టమీ సదాశ్వయుజ నవమి
బుధమహార్దశమి సంపూర్ణత్రిమత హారి
వాసరమాపుష్య ద్వాదశీ త్ర
యోదశీ చతుర్దశీ పర్వయుగళమావె
ధర్మదోణపురి జగదంబ తతనితంబ
చకితపాంథులచెట్ట సజ్జనులకట్ట
భక్తజనములగుడి వీరభద్రవాడి.

దేవాంగవీరుల దేవతాయతనము
తొగటవీరులవేల్పు దొడ్డిబాంద్ర
సాలెల దేవుని చావడి మేదర
బలిజెలజే జేలబండవద

సాలెల రాచవసార పట్టేకారి
సుగుణసాలేల దేవాగారము
హరకారుల స్వదేశమత మతకుల్యాంగల
కొలమలదేవి దేవలమువయిన
నిన్ను నుతిసేయ నేర్చిరే నిర్జరులును
ధర్మదోనపురి జగదంబ తతనితంబ
చకితపాంథుల చెట్టసజ్జనులకట్ట
భక్త జనములగుడి వీరభద్రచౌడి. ॥౧౦॥

ఆనందఘనుల మూలాధారచక్రమా
శ్రేష్ఠయోగులకు స్వాధిష్ఠానము
మహిమాళువులపాలి మణిపూరకము సదా
హంసతండములు యనాహతంబ
బద్ధావధూత విశుద్ధమా తపసుల
యాజ్ఞేయమా సహస్రారపద్మ
బంధమానసహంస బంధుసురభి పర
బ్రహ్మయోగానంద రాజభోగ
సుహృద సహజామనస్క సంశుద్ధవివె
ధర్మదానపురి జగదంబ తతనితంబ
చకితపాంథులచెట్టు సజ్జనులకట్ట
భక్తజనములగుడి వీరభద్రచౌడి.

అంతరిక్షగహృదయ గ్రంథియోగీంద్రజా
గ్రతజీవపంచలచపలమ
కాలబంధుగుల దీర్ఘస్వప్నమాఘోర
శత్రుసంతతుల శాశ్వత సుషుప్తి

హృద్ధ్యానవద్య తురీయమా శుభధీమ
హార్షిసంతతుల తుర్యాతీతమ
అఖిలజంతువుల మహానందమా ధ్యాన
ధారణారూఢుల దళముకైప
దశదిశల వెల్గికవిగణ తంద్రిదీపివె
ధర్మదానపురి జగదంబ తతనితంబ
చకితపాంథులచెట్టసజ్జనులకట్ట
భక్తజనములగుడి వీరభద్రచాడి. ॥౧౦॥

మహిషాసుర బిడాల మార్జాలజాలమా
శుంభ నిశుంభ దిక్కుంభిగ్రోయి
రక్తబీజ నిశాట రామామూకముదల
చండముండధ్వంస జంత్రేభాస
కాలనేమి పులోమ ఖడ్గకుఠారవత
రావణ కుంభకర్ణాఖుఘటవు
వృషపర్వసముచి శంపితవక్కలావాగు
రికబలదైత్యాని రకటమీవె
రక్కసి పిశాచముల మంత్ర పక్కఅమవె
ధర్మదానపురి జగదంబ తతనితంబ
చకితపాంథులచెట్ట సజ్జనులకట్ట
భక్తజనములగుడి వీరభద్రచౌడి ॥౧౧॥

లక్షణకవుల కాలజ్ఞానమా శాస్త్ర
వాదులు బెంచు పావరమగీత
వేత్తల నెమలి హంవీరుల డేగ మాం
త్రికుల పిశాచము టీకువాగ్మిక

వారల గృధ్రమా బ్రహ్మ విద్వర్యుల
కో వెలఖలులకు గ్రుడ్లకాకి
పౌరాణికుల శుకంబా వేదవేద్యుల
భాగమవస విన్ను సన్నుతింతు
భండశ్వరభుల గండభేరుండమీావె
ధర్మదానపురి జగదంబ తతనితంబ
చకిత పాంథుల చెట్ట సజ్జనులకట్ట
భక్తజనములగుడి వీరభద్రచౌడి. ॥౧౨॥
బాలభాషలుకాని పాపరకాయ వే
మెప్పులగాని యుమ్మెత్తకాయ
గర్వాంధతముల దాగంజాయి బంకట
సర్వభక్షకుల గసాలకాయ
అమితవిక్రమము పెక్కగునభినిమందు వే
శుంఠ కాయల నోటికొండి వేర
మహాదహంకార తన్మాత్రల మద్యమా
బాయురాకుదుల సారాయబుడ్డి
పరమనుష్క వేదాంతుల పానశాల
ధర్మదానపురి జగదంబ తత నితంబ
చకిత పాంథుల చెట్ట సజ్జనులకట్ట
భక్తజనములగుడి వీరభద్రచౌడి. ॥౧3॥
విద్వాంస సన్యాసం విచ్ఛేద్యముల బండ
పండిత,సురప గోపముల కొండ
జగమొబ్బ మూరురాయరగండ బిరుదాంక
మండలాగ్రప్రచండచండఖండ

ఖలజన మత్తేభ గండభేరుండ శి
ఖండిశిఖండ విఖండనుండ
మండలత్రయ మహా మండలాఖండల
గండూషితా జాండ చండ శుండ
ఘాంఘమిత ధింధిమాథంథమాయమాన
ధర్మదోనపురి జగదంబ తత నితంబ
చకిత పాంథులచెట్ట సజ్జనులకట్ట
భక్తజనములగుడి వీర భద్రచౌడి. ||౧౪||

సుమనోమనోవీథి అమృతప్రవాహ మా
కేళిసి రమణి కంకేళి మొగ్గ
అనిమిషజంపతీ హర్షాప్పణోద్యాన
అస్వప్న చంద్రశిలాగారమ
నిర్జరాంధముఖ మాణిక్యముకురమా
త్రిదశజనానంద మదనగృహము
ఖేచరానంద సంగీతప్రసంగమా
అమరులమరణ చిహ్నమవవీణె.
చంద్రసూర్యుల సోపానసరణివిగదె
ధర్మదోనపురి జగదంబ తత నితంబ
చకిత పాంథులచెట్ట సజ్జనులకట్ట
భక్తజనములగుడి వీర భద్రచౌడి. ||౧౫||

జాంద్రలపెరడు రసాలమ తోఁగటల
దొడ్డిగట్టిన వేల్పుగిడ్డికాప
కమ్మర వెలమలకలుముల.పంటరీ
కులవదశాని జోగులగృహాంబ

పద్మదేవాంగుల స్వరశ వేదిక కమ్మ
యీడిగె మేదర యీప్సితమణి
కురుబ గొల్లల మేరు కుధరము సాతాని
శ్రీ వైష్ణవులపాలి చింతజున్న
ప్రజల భవనమునందలి బడని కెగదె
ధర్మదానపురి జగదంబ తతనితంబ
చకిత పాంథుల చెట్ట సజ్జనులకట్ట
భక్తజనములగుడి వీరభద్రచోడి. ౧౦

అరులకు పిడుగ నిశాటుల శతకోటి
రిపులకు శంబదుర్గ్వాదుల మేఘ
వీతిహోత్రవిజరు విస్తుల మహాశని
ఘనసపత్న ధ్వాంస కఠినభిదుర
ప్రబల విద్వేషసంస్ఫోటి తైరమ్మ ద
శాత్రవ సంఘాత చటులకులిశ
పిశునాంధలోక సంపీడ్య వజ్రస్ఫార
కుత్సిత హాద్రిదినీకోటికోటి
బహుళనిందక జీవన బాడబాగ్ని
ధర్మదానపురి జగదంబ తతనితంబ
చకితపాంథుల చెట్ట సజ్జనులకట్ట
భక్తజనములగుడి వీరభద్రచోడి.

ఖలహిరణ్యాక్ష సృగాలనృసింహామా
హేమకశ్యప భద్రహృచ్ఛాకిటి
రావణహాస్తవరాళిమూషిక సర్ప
కుంభ కర్ణాటవీకుఠారదావ

శిశుపాల నవనీత చిరతరమార్జార
దంతవక్త్ర విషాణ-దండకఘృణి
జయవిజయానంద శాంభవద్వారమ
సుందోపసుంద భూసురపితృతిథి
ద్వంద్వగజకచ్ఛపాహార తార్క్ష్యవృంగదె
ధర్మదోనపురి జగదంబ తతనితంబ
చకిత పాంథులచెట్ట సజ్జనులకట్ట
భక్తజనములగుడి వీరభద్రచౌడి. ॥౧౭॥

ధృతరాష్ట్ర పర్వసందీప్త భారతమాత
కంససంహార భాగవతభగిని
ధూమ్రాక్షమర్దన రామాయణస్నుషా
హరివంశగళిత ముక్తాశ్వసార
పంచవింశతి హంసపంచ తంత్రసనంద
రాఘవపాండవ గ్రంధనప్త్రి
మనువస్వాముక్తమాల్యదానందన
బంధరాట్కంపితపత్ని వీవె
చారుమతిపెండిలివిఘ్న వాసవివిలాన
ధర్మదోనపురి జగదంబ తత నితంబ
చకిత పాంథులచెట్ట సజ్జనులకట్ట
భక్తజనములగుడి వీరభద్రచౌడి. ॥౧౮॥

ఖలనిశాచర మహాకంపమాదుర్మద
రాక్షసప్రకరమూర్ఛాదుజ్జన
మదమూర్ఛవాయువామత్తమాంసాహార
దానవానీకపైత్యమువిరోధి

మూర్ఖరక్కసులరొమ్ముల మొదపడిసెమా
    తీవ్రాశరులకటితటగోశ
నానావిపక్షుల నాల్గునాళ్ళజ్వరం
    బదుష్టవిద్వేషుల దొమ్మపోట
పిశునఖ్ఖాఖల విడువని పీనిసగదె
ధర్మదోనపురి జగదంబ తతనితంబ
చకితపాంథులచెట్ట సజ్జనులకట్ట
భక్తజనములగుడి వీరభద్రచౌడి. ॥ ౨౦ ॥

అతులిత వ్యతిరేక దితిసుత ప్రతాపమా
    అమితశృంగార శోభాపహ్నవ
మహిషాది వీరదుర్మదవారణ స్వభావ
    అధిక ప్రభేదస్మార్తాలాపమ
గూఢోక్తి సుగ్రీవరూఢాద్భుత ప్రభావ
    శ్లేషానురక్తి హాలీహాస్యమ
రుద్రాండసంఘాత రూపకోత్ప్రేక్ష్యమ
    కరుణా గుణాపూర్ణ గాఢోపమా
సిద్ధిసర్వార్థ సిద్ధిప్రసిద్ధివిగదె
ధర్మదోనపురి జగదంబ తతనితంబ
చకితపాంథులచెట్ట సజ్జనులకట్ట
భక్తజనములగుడి వీరభద్రిచౌడి. ॥ ౨౧ ॥

తతవిసంతతసత్ప్రి తాపమద్వరరుచి
    అమితవేగాటోపశమనబాణ
భక్తమనోభీష్ట భవభూతిభవభూతి
    శృంగారదానమంజీర హారిణి

మందరవద శోభమందిర మందార
కాద్రరసోన్మేష రాక్షసహారి
హాస్యలీలాహిహాలాస్య మాహాత్మ్యము
అద్భుతకవికంఠహారసరణి
సరసకరుణాగుణా పూర్ణసరసివిగదె
ధర్మదానపురి జగదంబ తతనితంబ
చకిత పాంథులచెట్ట సజ్జనులకట్ట
భక్తజనములగుడి వీరభద్రచౌడి. ౧౭.

బ్రహ్మాండపత్తిని బాగుగా గిరక రా
ట్నముంబట్టి దూదికండ్లాలు దెచ్చి
వత్తులుంజేడి యూవత్తున్నానను వేసి
ఆధారభూత మాయాప్రమిదవె
కావేయనుచు కొంతకాలమాలోచించి
కంటిని నిన్ను ముక్కంటివెలుగ
ఒంటిగానదుమింటినంటియునంటని
గంటవాగులవలె నుంటవేసి
ఇంటిఅంటని నిన్ను నేనంటినిగదె
ధర్మదానపురి జగదంబ తతనితంబ
చకితపాంథులచెట్ట సజ్జనులకట్ట
భక్తజనములగుడి వీరభద్రచౌ

హంసమార్గోపసంహార ప్రాణాయామ
అఖిలమయూఖ ప్రత్యాహారము
ఆహృదయ సహృదయాహ్లాదక ధ్యానము
అప్రాప్యవాఙ్మనసాధారణ

జీవేశ్వరైక్య సంస్థిత శోభన సమాధి
పరిపంథి కల్ప కల్పాంతక యమ
బహువిధ పంథాన భ్రామ్యమాణ నియమ
పంచాశదంకిత పద్మాసన
ప్రణవ పవనవాంచిత చతుష్పాదభక్త్య
ధర్మదోనపురి జగదంబ తత నితంబ
చకిత పాంథులచెట్ట సజ్జనులకట్ట
భక్తజనములగుడి వీర భద్రచౌడి. ॥౧౮॥

తలబొమిడిక జోడు తత్తలాయము జీరు
వంకి ఢాలును పట్టెవర్ధనమ్ము
చండ విచండిల చండముండముఖర
ముఖసహిత కపాల మూలడాబు
బ్రహ్మాండ ఖండనోర్దండ భండాసుర
మస్తక కుహూకుంకుమమ్ముభరణి
ప్రళయసమయ వీరభద్రాయితసహస్ర
బాహువిస్ఫాలన ధ్వానకకుభ
కుంభిఘీంకృత బధిర ఘుణ్ ఘుణు కంకణ
ధర్మదోనపురి జగదంబ తత నితంబ
చకిత పాంథులచెట్ట సజ్జనులకట్ట
భక్తజనములగుడి వీర భద్రచౌడి. ॥౧౯॥

ఇడ్వడ్రితిడుడ్వ డడ్వడ్వ స్విడ్వడ్వ
భేడ్వడ్వ రాడ్వడ్వ డుడ్వ డుడ్వ
బహ్వర్థవిహ్వాల జిహ్వాత్వ రాహ్వాన
గహ్వరాహ్వహ్వార హాహ్వ హాహ్వ

ప్రధ్ణీధ్ణ నిధ్ణాధ్ణ పధ్ణ నూధ్ణధ్ణన
చిధ్ణాధ్ణ ధ్ణధ్ణన ధ్ణధ్ణ ధ్ణధ్ణ
నప్త్రైప్త్ర మప్త్రాప్త్ర ప్త్రప్త్రి గోప్త్రిప్త్రిర
సుప్త్రరిప్త్రిప్త్రిర ప్త్రిప్త ప్త్రిప్త్రి
విభ్వాభవ ఋభ్వా భవనుత సుభ్వాభవవె
ధర్మదానపురి జగదంబ తతనితంబ
చకిత పాంథుల చెట్ట సజ్జనులకట్ట
భక్తజనములగుడి వీరభద్రచౌడి. ॥ ౨౬

కాకు కావత్తిచ్చి కాకింద క్రావాసి
కాకు వట్రుసుడిచ్చు గణములమునో
చాకింద మ్రావాసి కాకు వావత్తిచ్చి
యాకు వట్రుసుడిచ్చు అమరులమునో
టాకింద య్రావాసి మాకు వావత్తిచ్చి
సాకు వట్రుసుడిచ్చు సజ్జనులమొ
ధాకింద భ్రావాసి లాకు వట్రుసుడిచ్చి
నాకు గా సరిపుచ్చు కవులమొకో
మమ్మునందవరీకుల మార్వ్యాలగను
ధర్మదానపురి జగదంబ తత నితంబ
చకిత పాంథులచెట్ట సజ్జనులకట్ట
భక్తజనములగుడి వీరభద్రచౌడి. ॥

భవమదేభసృణి శివగజాంకుశ హారి
హారయుగంధర వ్యాఘ్న యమళతోత్ర
చటులోగ్రక్రవ్య భుక్పటల తండులముసల
జగదండ సాలభంజక .శతఘ్ని

బహుళకల్మషకిణి శఘాంట ఘనాఘన
పాపపాషాణ సంస్ఫాలన గద
అఘప్రియంగు స్ఫాలనఘటాఘటఘరట్ట
వృజిలపాక్వైకసస్య భిల్లవిత్ర
అస్త్రశస్త్రప్రయోగోప హారణవుగదె
ధర్మదానపురి జగదంబ తతనితంబ
చకితపాంథుల చెట్ట సజ్జనులకట్ట
భక్తజనములగుడి వీరభద్రచౌడి. ॥ ౨౮

సంసారులకునె దుస్స్వప్నము కాయసం
క్లేశజనుల కృచ్ఛలీనచింత
బహుళకుటుంబ సంభరణముల రసపిచ్చి
గార్హస్వతుల మహాగాఢనిద్ర
బహ్వప్సరోద్యాన ప్రజల కలవరము కిం
పురుషప్రయత్న సోన్మాదమూర్ఛ
ప్రబలితోద్యోగ విద్వాంసతంద్రాలాప
జడయోగతుర్య సంస్థాప్రపత్తి
అద్భుతానంద గయ సేసితమితకుమత
ధగ్మదానపురి జగదంబ తతనితంబ
చకితపాంథుల చెట్టసజ్జనులకట్ట
భక్తజనములగుడి వీరభద్రచౌడి. ॥ ౨

చిణి చిణి చిణియని చేరవచ్చితివియో
ఘణ ఘణ ఘణయని కదలితెయొకో
భంభమంభమయని పాజిపోయితివోయి
ఢంఢణ ఢణలతో ఢాడివెడల్తో

గిని గిని గిని గిని గీతల గీచితో
భడలు భడల్లని వడితిరో కొ్
ఘుద్ఘుల్ ఘుదులని కొంపతెగించితో
గ్రృజ్రృయు గ్రృజ్రృయు జ్రృయు యురికితో
అమితపాషాణ కపిల వింధ్యజ్యోతిపై
ధర్మదానపురి జగదంబ తతనితంబ
చకిత పాంథుల చెట్ట సజ్జనులకట్ట
భక్తజనములగుడి వీరభద్రచౌడి ॥౩౦॥
జ్యోతిష్మతీలతా జొన్నగింజలుగా తె
కాకరతీగ బంగారునుగదే
గండికోటను బండగట్టి పటిచితివో కో
సొరకాయవలె నిన్ను జూతునమ్మ
ఉరులగడ్డలగాంచుచున్న సావిరమలీ
గుమ్మడికాయ కన్గొనిరొ నిన్ను
చిత్రావతిని బెట్టి చెప్పెదుమంత్రము
మఱచిపోయితినమ్మ మంజుఘోష
పరమ్మసీమాటి కొట్టాలపల్లెబోటి
ధర్మదానపురి జగదంబ తతనితంబ
చకితపాంథుల చెట్టసజ్జనులకట్ట
భక్తజనములగుడి వీరభద్రచౌడి. ॥౩౧

నీకొంప కాలనే నీయిల్లుఁగూలని
నావలె నీయిల్లు నౌత్యచరిత
నీవలె నావలె యాయింట్లు కావలె
ఛావలేకిల్లెలఁ జెప్పెదమ్మ

చావడి పడసాల సందులు గొందులు
సర్వంబు నీవని సంగ్రహింతె
కొట్టాల చిన్నది కొట్టాల పెదశిల్పి
కొట్టాలవును ససికొమ్మవీవ
నూత్నసంస్తుత నాత్యవే ప్రత్నమధ్య
ధర్మదానపురి జగదంబ తతనితంబ
చకితపాంథులచెట్ట సజ్జనులకట్ట
భక్తజనములగుడి వీరభద్రచౌడి. 13

శ్రీసుషుమ్నాగ్ర రచితమహామాయవే
శ్రితనుత బళ్ళారి చిత్తగింపు
అండనంతపురమ్మునందలి మహామారి
శ్రితనుత బళ్ళారి చిత్తగింపు
రాయదుర్గములోని రాయపెద్దులయొద్ద
శ్రితనుతబళ్ళారి చిత్తగింపు
కరణకమ్మలవె రొక్కమ్ముల మొక్కమ్మ
శ్రితనుత బళ్ళారి చిత్తగింపు
అన్నికొట్టాల పల్లెల అమితమాత
ధర్మదానపురి జగదంబ తతనితంబ
చకిత పాంథులచెట్ట సజ్జనులకట్ట
భక్తజనములగుడి వీరభద్రచౌడి.

కాకుల కూతలా గ్రద్దల ధ్వనులోటు
గిరక రాట్నంబుల గిరగిరల
ఎద్దుల ఱంకెలా ఎనుముల శ్వాసములా
దూడల అరుపులా దోమగముల

గిమ్మంతుమ్మెదల ఝంకృతియు కుక్కలబొబ్బ
ఖట్ఖట ఖేట్ఖట ఖట టట టట
కప్పలాలజ్గలజ్ లజ్గజ్గ లజ్గ గు
వ్వాల రోదలా వాజ్ఞ వాజ్ఞ వేమి
దయితవనియెడు జనుల గష్టలమవుగదె
ధర్మదానపురి జగదంబ తతనితంబ
చకితపాంథులచెట్ట సజ్జనులకట్ట
భక్తజనములగుడి వీరభద్రచౌడి. ॥ ౩౮

మాదిగదానవా మాపాలికేశవా
మాదిగాడవుగదే మాధవసుత
మాలదానవుగదే భండముండకరుండ
మాలదానవు వనమాలదాన
బోయలదానవు బొగ్గులదానవో
బారికదానవే పాపిదాన
కురుబగొల్లలదాన గుత్తిదానవటోకొర
బాపనదానవే పాతిపోతు
కమ్మదానవో కొండాలకోటిదాన
ధర్మదానపురి జగదంబ తతనితంబ
చకిత పాంథులచెట్ట సజ్జనులకట్ట
భక్తజనములగుడి వీరభద్రచౌడి. ॥ ౩

గోధుమగింజలఁ గుదురునే సూర్యుఁడు
బియ్యముల్చంద్రులు బెల్లమెవరు
కందిగింజల కహంకారము పట్టునా
పెసరపప్పంతలి వెల్లిపాయ

చింతపండుగురుండు చింతఁజేసితివా కో-
    అలసందకాయల నగుభార్గవి
అంటరానట్టి నిన్నంటుతద్దినమున
    తర్పణమొనరించు తైలశనివా
ఆదివారమమమావాస్య వయితివిగదె
ధర్మదానపురి జగదంబ తతనితంబ
చకితపాంథులచెట్ట సజ్జనులకట్ట
భక్తజనములగుడి వీరభద్రచౌడి. ॥౩౬

పాలపాటుల పాలిపాశుప్రతౌస్త్రమా
    అల్లసానులకు బ్రహ్మాస్త్రమీవె
గౌతమగోత్రులఘనమైనమాయవా
    తాంబూరి వాఁడిసప్తకవిమిత్ర
శ్రీవత్ససగోత్ర శ్రితులసరసబిరుద
    ధరణీకణాదగద్వాలవ్రొటు
వాసిష్టసాఖ్యాన బాణనిధానభరా
    ద్వాజవ్యాజపంచాయతనమ
నినుచితంబ రాష్ట్రమవని వినుతిసేతు
ధర్మదానపురి జగదంబ తతనితంబ
చకిత పాంథులచెట్ట సజ్జనులకట్ట
భక్తజనములగుడి వీరభద్రచౌడి.

ఆకాశమాకాశ మాకాశమాకాశ
    మాకాశమాకాశ మేక మేక
వాయువువాయువు వాయువువాయువు
    వాయువువాయువ వాయి వాయి

అగ్గగ్గి అగ్గగ్గి అగ్గగ్గి అగ్గగ్గి
అగ్గగ్గి అగ్గగ్గి అగ్గి అగ్గి
నీళ్ళులునీళ్ళులు నీళ్ళునీళ్ళులనీళ్ళుఁ
నీళ్ళులనీళ్ళుల నీళ్ళునీళ్ళు
భూమియు మన్నును బుగ్గియు బుబుదయు
పంటవలంతివే ప్రథమగోడ్డ
పంటపెడకంట మోటాటిపాకనాట
ధర్మదాసపురి జగదంబ తత నితంబ
చకిత పాంథులచెట్టు సజ్జనులకట్ట
భక్తజనములగుడి వీరభద్రచోడి. ॥ ౩౮
గ్రుజ్ గ్రుజ్ జ్ గ్రుజ్ గ్రుజ్ జ్ గ్రుజ్జ్ గ్రుజ్జ్ జ్జ్ గ్రుజ్జ్ జ్జ్
జ్జ్ జ్రియుయు యేకుల శాట్న మేమి
యేడఁ జేపించితే యెబుకలప్పు యొనర్చి
నాపత్తి బాగుగా పండినదియె
జిన్ను కట్టించి రాత్రేశ్మలోరుగు కొండ
మల్లగ వెల్లి తామహితమహిత
వాళ్ళీడ్డోడ్డులకాడ. ప్రారంభముబాన ర్తు
ద్రోణయునుఁ జూపెదోడుమి కెదాకొ
లతురూపాయ లివ్వ వేలలిత లలిత
ధర్మదాసపురి జగదంబ తతనితంబ
చకితపాంథులచెట్టు సజ్జనులకట్ట
భక్తజనములగుడి వీరభద్రచోడి. ॥ ౩
నలుబదియవపద్య నాకునునీకును
నాకొ మైనట్టి గంజాయిరోలకదు

బండపై పడియుండ బండికట్టుకవచ్చు
రలినుండబండ కల్లప్పయొకడు
రమ్మసదా రామ రామాత్రయమాదాటు
వ్రాయించుకొనిన సారాయిరొకడు
జ్ఞాపకమ్మునకునే గాని దాసరిదాన
హరోతూరిగ్రామమా ఉంచుమభిని
ఒక్కడొక్కండు యొండునుండొంగువు నెగ
ధర్మదానపురి జగదంబ తతనితంబ
చకితపాంథులచెట్ట సజ్జనులకట్ట
భక్తజనములగుడి వీరభద్రచౌడి. ॥౮౦॥
ఏమిసేయుదు నెక్కో వ్యేమియు తోచదు
యేంపోట్లము లేదు యుప్పుడుయును
బుల్లయ్యసనుదెంచి పూటపూటడుగునా
వేంకటమ్మకిదేల పెట్టిపట్టె
మసరునుంబిసరు రామాచారి తెచ్చునా
వంటసేయుదురొక్కో వంటశాల
గోదావరీతీర గుడిపాటిదానహా •
పంచవటినిగల భద్రవీర
చిల్మని తయారుచేసిన శ్రీప్టవుగడె
ధర్మదానపురి జగద్ంబ తతనితంబ
చకితపాంథులచెట్ట సజ్జనులకట్ట
భక్తజనములగుడి వీరభద్రచౌడి. ॥౧
బాగులలో బహు బాగుల బాగువే
మేలులబ్రాత జొన్నారిమేల

హొన్నారనెదు ప్రేష పొక్కటిసేతు నా
కు న్నారి కేమేని గొనిపోదున
తిక్కపట్టినుకదే తిమ్మణిమ్మపూటి
పాలికి కప్పుకికిని బోవకమ్మ
చాబాలమీదుగాం జమచున్న నిర్ను జాచి
హర్షమందితింగదే అమితపినుత
విమత వెలిగొండ సన్యాసి వె బగళవా
ధర్మదానపురి జగదంబ తత నితంబ
చకిత పాంథుల చెట్ట సజ్జనులకట్ట
భక్త జనములగుడి వీరభద్రచౌడి
ముదిమి యొన్నడు లేని కొదము ప్రియ ప్రదేవి
వో మొదలిటి పెద్ద ముసలిదాన
పండారు భీమక్క వారొద్దునుక్ రైమి
దూరమాఖానాఖుమాంపలికెదే
నల్లరాళ్ళుల చేత నాటుపాల్ బుడ్లు
వీరాపూరు భోపురస్వామిసత్రము
జమ్మున దోణొక్కట్టి సాగిపింతు నెతల్లి
శ్రావణవీరభద్ర భగినివె
మార్గశీర్షవినూత్నని మారుడల్లి
ధర్మదానపురి జగదంబ తతనితంబ
చకిత పాంథుల చెట్ట సజ్జనులకట్ట
భక్త జనములగుడి వీరభద్రచౌడి
రామసప్తతుర రాగమ్మా సంతాన
గోపాలద్వాదశీ కొలుతునిన్ను

గాయత్రి నీయందుఁగలదె సంతానమ్ము
　　బగళాముఖిచక్ర జ్వాలా పడ
ఛురి నిరఛురకుక్షి సప్త సంతానమా
　　విశ్రాంతిసాధనా వినుము వినుము
ఛుం ఫ్రాం నిర స్త ఛఛుఃపఛు కార్త్తేయ
　　ఛుమ దమ శమ యమ కాళివిగద
హంజ్జన మహాకాళిని బెజ్జకనక
ధర్మదానపురి జగదంబ తతనితంబ
చకిత పాంథుల చెట్ట సజ్జనులకట్ట
భక్తజనములగుడి వీరభద్రచౌడి
బెజవాడ నీకేమి పేరుబెట్టుటఁ జేసి
　　పామిడి నిన్నేమి పాతిపెట్టె
రాజమహేంద్రవరమ్ము భీమునిడోల
　　రాగాలకట్టెవే రాయచూర
భీమసేనాయేల బికిబికి చూచెదు
　　ఖాంగుఫీ హైదరాబాదపోటు
అహాహాచరస్సుల అహమదాబాదర
　　ఆయస్క్రివాక్రిష్ణగోడాకు పోయి
అంధేర బేంధేర వైత్రైతిషమ్ము
ధర్మదానపురి జగదంబ తతనితంబ
చకిత పాంథుల చెట్ట సజ్జనులకట్ట
భక్తజనములగుడి వీరభద్రచౌడి
హనుమంతచగ్రమా అంఘుష్ఠైరవచుటు
　　రక్ష [illegible] పొక్షవనాద

రకరీతా మెతవ్రాటు మిత్రమకావ్యమా
శంనోధియర్ధియ సలిపికొనుము
తాంబూలము మజింత తాభుపాగాతురుఁ
దెప్పించి యిచ్చెదఁ దినుముతల్లి
సాంబ్రాణివేసి ప్రసాదముఁ బెట్టెద
నా నామదారి డానవా మహాత్మ
కోటిరూపాయలివ్వవే గొణగకమ్మ
ధర్మదానపురి జగదంబ తత నితంబ
చకిత పాంథుల చెట్టి సజ్జనులకట్ట
భక్తజనములగుడి వీర భద్రచౌడి. ॥౮౬
ఏమి విశ్వామిత్రుఁడిచ్చినాడనియునా
భృగుమహర్షి నిఁబోలె పికిలిగూట
మాటమటమయును మాటలవేమిటి
యాలోచన మొనర్పుమయ్యా నమిత
స్వారదఋషియు తీక్ష్ణబ్రహ్మనాటయా
కావేరిగొట్టమా కదలకుండ
నాల్గుపాదంబుల నడచెడు పద్యమా
నిన్ను నేమెచ్చెద నన్నుఁజూడు
నన్ను తా నన్ను తానంత సంస్తుతయుత
ధర్మదానపురి జగదంబ తత నితంబ
చకిత పాంథుల చెట్ట సజ్జనులకట్ట
భక్తజనములగుడి వీర భద్రచౌడి.
ఫానపానయన నేమి మనుచరిత్రంబవా
పొగడుకొనవద్దు బుగుటు ఘటమా

ఖనఖనాఖనఖన ఖనభీమ సుపురాణ
    పొగడుకొనవ్వద్దు బుగులుఘటము
అల్లనల్లనయున నధిక వసు చరిత్ర
    పొగడుకొనవ్వద్దు బుగులుఘటము
అరుగ నరుగ నరుగానరు విజయమా
    పొగడుకొనవ్వద్దు బుగులుఘటము
అంల్లల్ల అంలలం అంలలం అవ్వగదె
ధర్మదానపురి జగదంబ తతనితంబ
చకితపాంథుల చెట్ట సజ్జనుల కట్ట
భక్తజనములగుడి వీరభద్రచౌడి. ॥౮
కవిజనక్షుద్రమా కవిజన మకరంద
    కవిజన పరాగము కవ్వుల కపట
నాటకమానిను నాటవేసిరిగదే
    కవిజనప్రళయ రాఘవవనాట
కంబోటునినునిచ్చె గన్నులజూతునే
    రాగినాటకపు వీరాగారము
బంగారుపద్దెముల్బాగుగా నిలుకించి
    పంచివేసెదనంచు బసలకష్టే
నన్ను నను నను నను నను నన్నుగనవె
ధర్మదానపురి జగదంబ తతనితంబ
చకితపాంథుల చెట్ట సజ్జనుల కట్ట
భక్తజనములగుడి వీరభద్రచౌడి.
రావణాసురుడు రెండవదుమ్మియుండిన
    రక్షించుచుందువో రామరామ

బ్రహ్మదేవుండు యిబ్బదియావలించిన
అరసి రక్షించుదే హరిహరిహరి
లక్ష్మణస్వామి మూడఅనవ్వియుండిన
రక్షించుదేహరి రామకృష్ణ
కుంభకర్ణుండు యొక్కువగం బ్రేపులు వెట్టం
బోషింతె గోవింద భూధరశివ
నేను పిత్తి యితినటంచు నీల్లకమ్మ
ధర్మదానపురి జగదంబ తతనితంబ
చకిత పాంథులచెట్ట సజ్జనులకట్ట
భక్తజనములగుడి వీరభద్రచౌడి. ॥౫॥

కొట్టమతంబ గుర్చింతు వేవానల
శికినరసింహా శతకమ పయనమ
కృష్ణవాస్తువలెం గీతలంగిచెద
ధనవాస్తు జలవాస్తు ద్రవ్యవాస్తు
శల్యవాస్తువనకు జలము లేకున్న వే
వేమన్న శతకమా వెతుక నేల
జయరమారామవే అయములనొసగవే
భయముల బాపవే నయముమెఆసి
కాళయామళక గ్రంధ కవివిక దవె
ధర్మదానపురి జగదంబ తతనితంబ
చకిత పాంథులచెట్ట సజ్జనులకట్ట
భక్తజనములగుడి వీరభద్రచౌడి. ॥౭

అటువినుపగుటయ్యు అహ్హాహాహా బాగాయె
ఘుసుక వేసిన పిదపళిజ్ఞాని నేసి

కాగుణిత మొనర్చి గట్టి పఱచెదనమ్మ
ఎక్కాలు వేసెదనిగురుబోణి
వెన్నెలకుప్పలట్లన్న యొట్లాటివి
గుమగు నాటయు వెలింగుట్ల వెంక
పునహానఖులఁ దెచ్చిపొగడింపు వేతునా
భ్రమరపద్మ వ్యూహ భాగజాట
మృత్యువులమృత్యువు వెచిదంబేరమును
ధర్మదానపురి జగదంబ తతనితంబ
చకితపాంథుల చెట్ట సజ్జనులకట్ట
భక్తజనములగుడి వీరభద్రచౌడి ॥౭౨
స్తుతయుతనుతు-చేఁ ద్రోవన్నంబరులోటు
అష్టకవర్గకర్ణాచారిరాజు
బ్రింహవేత్తల చిదంబరలొగ్గు శైక్షస
ఆరటచెట్టుల తహశీలుదార
గొటివికట్టలమార్గ గురుభక్తిగుంపువా
మిద్దెలడుల్చని మిషులకంప
మారికనుమా వె అఘోరీనదీమార్గ
రామదుర్గము కొండరాదిచటికి
మూలయందున్న భరణిలో ముగ్గురున్న
ధర్మదానపురి జగదంబ తతనితంబ
చకిత పాంథులచెట్టు సజ్జనులకట్ట
భక్తజనమాలగుడి వీరభద్రచౌడి ॥౭
మందేహ దేహ ప్రమాదకుంకుమబొట్టు
వాలఖిల్యాహల్య పసుపునుతము

కరశాహుదండ శీకరరాహుకాటుక
    కార్తికీ కుముదినీ కాంతమూర్తి
కాసుధాహిమవాలుకా మిశ్రసున్నంబు
    సాంకవమిశ్రమ చందనంబు
కవివరాహస్తుత్య కస్తూరిగుళికలు
    ప్రకటమాయాటోప భద్రవనుచు
దెలసికొని సమర్పించితి దేవదేవి
ధర్మదాసపురి జగదంబ తత నితంబ
చకిత పాంథుల చెట్ట సజ్జనులకట్ట
భక్తజనములగుడి వీరభద్రచౌడి. ॥౧౬

ద్వారకిచిదంబర వ్యభిచారావిజయమా
    బృందావనమ్మున పౌండరీక
యాగంబు సేతునా అసురులవంచించి
    పండ్రాపురముకాని బార్షికాదు
పురుషోత్తమాభీమపాదవృగా లావుగా
    శతబృహస్పతివలె సంధ్యావార్తె
త్ర్యంబకఘాటు వేతత పిపీలిక ధూమ్రమ
    బొంబాయి గిరినారుబుధసమేత
జేజేబోలో హింగుళాజీకుమాయికు
ధర్మదానపురి జగదంబ తతనితంబ
చకితపాంథులచెట్ట సజ్జనులకట్ట
భక్తజనములగుడి వీరభద్రిచౌడి. ॥౧౭

నవనవోన్మేష సుజ్ఞానపినాకినీ
    అభిమతానందసంధాత్రఘహారి

అభినవోద్దండ దండాధార పాపఘ్ని
ప్రత్యగ్ర దుర్గ దుర్గమ సుభద్ర
చిరత రారూఢ సంక్షిప్త చిత్రావతీ
తతఘుం ఘుమతరంగ తామ్రపర్ణి
అవధూత ధూత పల్లవధూళి గౌతమీ
బహుబహూదక శుభప్రద బాహుద
తీరరూపిణి శ్రీమహాదేవివి కదె
ధర్మదానపురి జగదంబ తతనితంబ
చకిత పాంథుల చెట్ట సజ్జనులకట్ట
భక్తజనములగుడి వీరభద్రచౌడి. ॥౧౬

కాదంబ కాదంబ కాదంబ కాదంబ
అవునవు నవునవు నవును అవును
మోదంబ మోదంబ మోదంబ మోదంబ
వలె వలె వలె వలె వలెను వలెను
ఖేదంబ ఖేదంబ ఖేదంబ ఖేదంబ
వద్దమ్మ వద్దమ్మ వద్దువద్దు
నాదంబ నాదంబ నాదంబ నాదంబ
నాకుకన్నా కుకన్నా కునాకు
అంబరమ చిదంబర చిదంబా చిదంబ
ధర్మదానపురి జగదంబ తతనితంబ
చకిత పాంథుల చెట్ట సజ్జనులకట్ట
భక్తజనములగుడి వీరభద్రచౌడి. ॥౧౭

శతబృహస్పతుల సంశయమవే శతకోటి
గురువుల శంక వే గురు నూరులు

అమరేజ్యావుల వందియము లక్ష యేనూర్ల
    ధిషణుల తర్కమా ధీయుతశత
లక్షాదశకశత లక్షణవేత్తల
    యనుమానమా సహస్రార్బుదశత
తారాపతుల తారుమారాను రాధీశ
    గురువుల మందమన్యాను బుధ బుధ
ప్రజ్ఞలకు లోఁబడని చిత్ప్రభవప్రఁగద వె
ధర్మద్రోణపురి జగదంబ తత నితంబ
చకిత పాంథుల చెట్ట సజ్జనులకట్ట
భక్త జనములగుడి ఫీర భద్రచౌడి. ॥గు॥

హాలాహాలాహార యభినిఁదెప్పింతునా
    బలసిన గోత్రె ఇబ్బదిగఁగలము
అల్లాలచేతఁ బిస్మిల్ల సేయింతునా
    సాతనిచేత నే చక్కఁబఱుతో
పాంచరాత్రులవలన మార్గమనుసరించి
    పక్వము సేసిన బాగునొకో
శూద్రులు తగలని సోకని వస్తువ
    వైదిక వరులచే వండింతున
సోమయాజుల మంత్ర సూక్ష్మమార్గమున
    అది లేదుఁగదె తొల్త్రిక్కులాటవలన
వినుత సంవత్సరమునుండి విశ్వావేత
ధర్మద్రోణపురి జగదంబ తత నితంబ
చకిత పాంథుల చెట్ట సజ్జనులకట్ట
భక్త జనములగుడి ఫీర భద్రచౌడి. ॥గు॥

మాయా మయావిష్ణు మాయవో మాహేశ
    మాయవో బ్రాహ్మణి మాయవోటు
మాయామయామయా మాయాపరబ్రహ్మ
    మాయాసదాశివ మాయవోటు
మాయామయామయా మాయానిరాలంబ
    మాయానిరంజన మాయవోటు
మాయామయామయా మాయామహామాయ
    యామహా మాయామ మాయవోటు
గామయామమత మాయామయాస్త్రీరూపావె
ధర్మదానపురి జగదంబ తత నితంబ
చకిత పాంథుల చెట్ట సజ్జనులకట్ట
భక్తజనములగుడి వీరభద్రచోడి. ||౮||

చిత్రాన్నమననేమి పత్రాళియొందుకు
    పాత్రములలో పూర్ణపాత్రమేమి
గురుమతమయినను గుణముకుదురదుగదే
    నిర్మలానాలంబ నిశ్చలవ్రహో
లలితాసహస్రభాష్యలకుమి నినుఁజదివి
    శాంతిసేయింతునా జన్నములచే
హోళిగల్కుడుములు ఉండ్రాళ్ళుమేలునా
    నెంజుడు బాగునా అంజకమ్మ
సీమకోళ్ళులఁ జూతువే సీమంతినీ
ధర్మదానపురి జగదంబ తతనితంబ
చకిత పాంథుల చెట్ట సజ్జనులకట్ట
భక్తజనములగుడి వీరభద్రచోడి. ||౯||

ఏలనే నీవ్రు లోయిండ్లలోఁగూర్చుని
మద్యమాంసములకు మఱిగినట్లు
శుక్రశిష్యులనిరి చూడని కతముగ
అకటకట వికటమాయగదవె
జన్నిదారులునిన్ను విన్నంతజాతురే
ఇన్ని దినముల నానెన్నఁదగదు
పున్నమనాడొక్క పొద్దయిన సల్పనే
నేనుచేసితినని నీల్గకమ్మ
కమ్మ కమ్మల కమ్మల కమ్మ కమ్మ
ధర్మదానపురి జగదంబ తతనితంబ
చకిత పాంథుల చెట్ట సజ్జనులకట్ట
భక్తజనములగుడి వీరభద్రచాడి ॥౫॥

రెండుగ్రుజ్జ్ జ్ఞ్రుజ్జ్ యొండవునో లేక
జికి జికి జికి జికి జికి జికివియో
జ్వాలరంధ్రమరీచి జాజ్వల్యమానవే
సుబ్బక్కయిల్లువ్రా చూపఱులకు
ఉజఉజఉజఉజ ఊటస్నులినెదవా
సద్దలుఁదెచ్చి విసర్పింతువ
వెలిగొండలోననుక్ వేల్పుమహుగులోనహుక్
జనార్దనపల్లె నున్నజ్యోతి
యేలతడవయ్యె నేరాకహితచరిత్ర
ధర్మదానపురి జగదంబ తతనితంబ
చకిత పాంథుల చెట్టసజ్జనులకట్ట
భక్తజనములగుడి వీరభద్రచాడి. ॥౬॥

నాలుగుమూళ్ళను నాల్గుబీజాక్షర
మ్ములు వ్రాసి శూలమొండొక్క శూల
మునగుణించుతునా ముఖ్యము నవశక్తి
పంచాక్షరిని వ్రాసి భద్రపఱతు
అయిన త్రికోణమ్ము నభిహితుండొకండు
మేలుగానర్చునా బీజాననయన
హంసప్రంచాక్షరి యందు పడక్షరి
లిఖియింతునా ఒంటిలేఖల్గుల్లె
యంత్రలక్ష్మి వినీవె మహానుభావ
ధర్మదొనపురి జగదంబ తతనితంబ
చకితపాంథుల చెట్టి సజ్జనులకట్టి
భక్తజనములగుడి వీరభద్రదేవ. ॥౬౮

అవిధూత భిదుర దర్పాంధకారప్రజ్ఞ
ఆవిర్భవ ప్రభ వాభిమాన
అసమంతాత్సాంద్ర హాకార గృహాతంత్ర
ఆనంద విపిన వీణావిచ్ఛ్వర
ఆకాశగంగా మహాకాశికాధ్యక్ష
ఆశ్చర్య చర్యాభి యూతిధామ
ఆనీల నీల మహాంగాభినవరామ
అయుతాఖండ ఖండాభిఖేట
అనమాన భూమోర్ధ్వ వరాహవిగదె
ధర్మదొనపురి జగదంబ తత నితంబ
చకిత పాంథుల చెట్ట సజ్జనులకట్ట.
భక్తజనములగుడి వీరభద్రదేవ. ॥౬౯

వశీకరణాలేమి వ్రాసిరా నీపేరు
జనన మరణ రిజిష్ట్రిఁ జక్కబెట్టితో
కాశికా పురినుండి కావడి బాపల
నాశ్రయించితివికా నందనంద
మంత్రములను విని మందమతివయితో
నవనందులనుఁ జూడ నడచితమ్మ
యిష్టాకుసయితము యింకను బాగుఁగా
లాపుగానున్నావు రఘుపతినుత
నందవరమందు బచ్చెనయుండుఁగదవె
ధర్మదానపురి జగదంబ తతనితంబ
చకితపాంథుల చెట్ట సజ్జనులకట్ట
భక్తజనములగుడి వీరభద్రచౌడి.

బహుపద్మినీ పాటపాటిబచ్చెదనిప్పుఁ
జూడలేదేవచ్చి చూచునమ్మ
దారియొయ్యది దేవదారియోస్తుత నామ
దారియోయన జలదారివెంట
బడయోర భేదము మునుపున్నారైలు
బాటయు కలువుల బాటకలదె
పాణెము చేసవా పటు టిక్కు టిక టిక్కు
టిక్కు టిక్ టిక టిక్కు టికి టికి టిక
ఉండబాడ సమీపమందుండు బండ
ధర్మదానపురి జగదంబ తతనితంబ
చకితపాంథుల చెట్ట సజ్జనులకట్ట
భక్తజనములగుడి వీరభద్రచౌడి.

ఆసాదివాండ్రల యధికదుబుదుబుక్కు-
జౌసికవాండ్రల జాంద్రజాంద్ర
మాదిగెవాండ్రల మంఘమంమంఘమం
జంగాల జంకుణు ఝుంకుణుకుణు
కొమ్ములవాండ్రల ఘుమఘుణుము ఘుమఘుణుము
భేఃర భేరిగా భాంకారము
బిరుసుగ బాణాల భిమభిమల్ భుమభుమల్
డమ డడ డడ డడ టూసెనుర్పు
పెద్దయుత్సవమొనరింతు పెద్దయున్న
ధర్మదానపురి జగదంబ తతసితంబు
చకిత పాంథులచెట్ట సజ్జనులకట్ట
భక్తజనములగుడి వీరభద్రచాడి. ||౬౮||

మల్లెపు మాడపు మాంగదమునఁ దల
వాకిలింగాచిరి వనజనయన
వద్దియూపాయులుం బ్రతిము పెంజెల్లు
ద్రావించిరా సహస్రావాలు లేమి
గంగము ప్రతినిత్య గాటిపట్టున నేలఁ
గూర్చునుచుంపు నే కుముదకములు
పీడావిహీన సంవిస్తృత జనుముంపు
సుసుగాడి గాదునా సుందరాంగి
కూలివారలు సిరారలే కూలివారు
ధర్మదానపురి జగదంబ తతసితంబ
చకిత పాంథులచెట్ట సజ్జనులకట్ట
భక్తజనములగుడి వీరభద్రచాడి. ||

కొంపయున్నది యేలఁ గోరికట్టుకొనసె
    చేనుయేల సమాధిఁజేసికొనసె
సప్తకవులమైత్రి సాగనంపిపనా
    చదువువచ్చునుయేల చచ్చిపోనె
పాఠశాలయునేమి పాడయిపోవనా
    గ్రంథముల్చుపుట కలుఁగనుటో
సప్తసంతానముల్చాలయిపోవనా
    యింకనేమేమి యేమేమి క్రియలు
యేలయిట్లు సేసితివమ్మ యోఁగి యోఁగి
ధర్మదానపురి జగదంబ తతనితంబ
చకిత పాంథులపెట్ట సజ్జనులకట్ట
భక్తజనములగుడి వీరభద్రచాడి. ॥౨౧॥

చండముండ పులోమ జంభాది దుష్ట
    దానవ భద్ర భద్ర కానన మదేభ
శుంభ నిశుంభ నికుంభ కుంభోగ్ర
    దానవపంక పంక కానన లులాయ
మహిష బిడాల శంబరముఖ ఘోర
    దానవచక్ర చక్ర కానన వరాహ
సుగ్రీవ నముచి శతగ్రీవ ముఖర
    దానవసర్ప సర్ప కానన భల్లుక
అహాహా రసిలోమ లోమ కాలాంతకోత్కర
ధర్మదానపురి జగదంబ తతనితంబ
చకిత పాంథులచెట్ట సజ్జనులకట్ట
భక్తజనములగుడి వీరభద్రచాడి. ॥౨౨॥

కమలముల్వారిపొట్టు కదళిక యిసుక
దిబ్బలునునుర్గ మిన్నేటిబావియులు
యేతముకాలువయేఱురాళ్ళులగుట్ట
లమృతప్రవాహము క్రముకద్రుమ
మేలకీలిగలు మెల్లదాతుపందిళ్ళు
తోండపండులు తీవెతుమ్మెదలును
కలుషఘనంతరగంగయుఁ గుంటగ
ల్గర పాచిపొన్నపూల్గంటులందగి
అమితకాసారసరసి కాప్యాయమాన
ధర్మదానపురి జగదంబ తత నితంబ
చకిత పాంథులచెట్ట సజ్జనులకట్ట
భక్తజనములగుడి వీరభద్రచౌడి. ॥౭

దూర్వాసకృత్య సిందూరమూలజ్యోతి
వేమికుదుర్చితే వెధవలంజ
పరశురామధురా విభానమూలజ్యోతి
వేమికుదుర్చితే వెధవలంజ
వాసిష్ఠపుత్రమాధ్వప్రచండజ్యోతి
వేమికుదుర్చిచితే వెధవలంజ
చ్యవనమునిశ్చ్యవన ప్రచ్ఛన్నమూలజ్యోతి
వేమికుదుర్చితే వెధవలంజ
మాటలకు చింతయల్లన్వాల్చి వేమే
ధర్మదానపురి జగదంబ తత నితంబ
చకిత పాంథులచెట్ట సజ్జనులకట్ట
భక్తజనములగుడి వీరభద్రచౌడి. ॥౮

కౌశికులు ముగ్గురు ఋషులు వారలలోన
నొకడు విశ్వామిత్రుఁ డూరఁగలఁడే
కాముకులు ముగ్గురు రాజులు వారిలో
నొకడు విశ్వామిత్రుఁ డూరఁగలఁడే
భరతులు ముగ్గురు ప్రభువులు వారిలో
నొకడు విశ్వామిత్రుఁ డూరఁగలఁడే
ఋషులు ముగ్గురు ఋషులు వారలలోన
నొకడు విశ్వామిత్రుఁ డూరఁగలఁడే
ద్వారకాత్మమహామయా భగవఁగదే
ధర్మదోనపురి జగదంబ తతనితంబ
చకిత పాంథుల చెట్ల సజ్జనులకట్ట
భక్తజనములగుడి వీరభద్రచౌడి. ॥౨౬॥

వినుత రామాచారి బిడికిటనణఁగును
అందుకుతూకంబు నాదడమ్మ
వ్యాఖ్యానుత్య కృష్ణనారాయణాకేతంబు
గుస గుసగుసలను కొందురమ్మ
యేమియుఁ గోఱగాని హీతన్నత పుల్లయ్య
స్తుత చమత్కారిపలె సుడియునమ్మ
ఇల్లునేసిలి కేమిరెమ్లు యేమి య్యాక
యుత వ్రతమున నేమియు మాహాసేయు
కుండలీకృత కుండల కుండలాగ్ర
ధర్మదోనపురి జగదంబ తతనితంబ
చకితపాంథుల చెట్ట సజ్జనులకట్ట
భక్తజనములగుడి వీరభద్రచౌడి ॥౨౭॥

నీమవాసనగొట్టె నెంజూడుడి నెదవం
    నెవరడిగెదరూ నిన్నిదినెళవున
ఆడినవాని పెండ్లామిదేఁ గదయన్న
    నదిలేదుగదె త్రొక్కులాటవలన
కుమ్మాడములు సల్పుకొంటెల కొడుకుల
    గుడ్డలు లేవని గుర్తెఱుగనె
యేమన్నకొనుచుందు రీయూరిమగవార్ని
    యీయూరిమగపిన్నయమ్మలవలె
పురుషవేషింగులోనన్నుఁ. బొందుపఱుతె
ధర్మదానపురి జగదంబ తతనితంబ
చకితపాంథుల చెట్టసజ్జనులకట్ట
భక్తజనములగుడి వీరభద్రచౌడి ॥౭౨॥

నన్నయ్యవారలో నామాలుదిద్దెనా
    తిక్కయ్యవారలో తెలసికొనెనా
ఎఱ్ఱయ్యనిన్ను ఎన్నెన్నటి కెఱుగునే
    కేతయ్యవత్తులఁగచికొనెనె
పోతయ్యయెప్పుడైన పొత్తమ్ముఁజదువెనా
    పెద్దయ్యయేమేని పేచాడెనె
చిన్నయ్యకుడుములు శేషయ్యగిలిగించి
    వెంకయ్యవడలచేఁ బెదరింతురె
అయ్యలను గన్నయమ్మ వయ్యమ్మవుఁగదె
ధర్మదానపురి జగదంబ తతనితంబ
చకితపాంథుల చెట్టసజ్జనులకట్ట
భక్తజనములగుడి వీరభద్రచౌడి ॥౭౩॥

అఖిలపాషండషండాభిధేయ గడుకృజ్
సకలపాఖండఖండకటునదివె
సర్వదుర్మంత్రవృషణ హీనకాదిర్జటు
డవః యెట్లుగాటోటుముండ
వీర్యనష్టికబృహద్ద్విజ నిర్వచనవే
ఓంకారిబహువచనోక్తివికదె
ప్రణవాగ్రధాతు నిర్బంధబంధక నప్రు
సకసఖాదూడు పంజాబుజాబు
డాబులేలనసీకుగోడాలితోత్ర
ధర్మదానపురి జగదంబ తతనితంబ
చకిత పాంథుల చెట్ట సజ్జనులకట్ట
భక్తజనములగుడి వీరభద్రచౌడి. ॥౭॥

ఆశ్వజకృష్ణ వేదాంతవందిత మనా
గ్జరత కార్తీకప్రగాఢహోజతిర
మార్గశీర్ష శ్వేత గర్గనమస్కృత
పుష్యకాశ్మీరసంపుటపిచండ
ఫాల్గుణబహుళ శుభ్ర ద్వాదశీనుత
పంచాంగచైత్రప్రపంచోదర
వైశాఖ మధ్యమపతిపుష్యసర్వసు
స్త్రాత జేష్ఠాషాఢశుద్ధతుంద
శ్రావణార్జున షష్ఠిభాద్రపదకుక్షి
ధర్మదానపురి జగదంబ తత నితంబ
చకిత పాంథులచెట్ట సజ్జనులకట్ట
భక్తజనముల గుడి వీరభద్రచౌ ॥౮॥

గృధ్రవల్లినిరస్త కేశవు గుడెదుడ
నైజాముతురకవిన్నాణమెసఁగ
వేంకటన్నృశించారి పెండ్లముఁదేఁగఁగా
సర్కారువారు కేశవుదెవఁడన
గద్వాలరాంరాజుఁ గన్న పెండ్లాము గ
ర్భశ్రావ్య మొనరించమంత్రితాటి
కొండతిమ్మంనె గోల్కొండవారికిఁ
దక్షిణమర్పించి దండమిడిరొ
సింహవాహన శత్రులచేటుఁజూడు
ధర్మదానపురి జగదంబ తతనితంబ
చకితపాంథులచెట్ట సజ్జనులకట్ట
భక్తజనములగుడి వీరభద్రచౌడి.

ఎందరు కేశవు లెందరుమాధవు
లేందరుగోవిందు లెందరుహరు
లెందరుఅచ్యుతు లెందరునరసింహు
లెందరువిష్ణువు లెందరుశివు
లెందరు హరిరాము లెందరు హరికృష్ణు
లెందరు హరిహరు లెందరు గురు
లెందరు మధ్వైరు లెంత నారాయణు
లెందరుశ్రీవైష్ణవేశ్వరులులు
అందరును నీమహామాయఁడిందిరిగదె
ధర్మదానపురి జగదంబ తత నితంబ
చకిత పాంథులచెట్ట సజ్జనులకట్ట
భక్తజనములగుడి వీరభద్రచౌడి

ఎవరినిఁజూచిన నీశ్వరులేకదే
    జ్ఞానాధికరణమాత్మాయనుటనో
సాహిత్యరసవృత్తి సకలదేవతలను
    సృజియించి కొని యుపాసించుచుంద్రు
థియసాఫికల్ సొసైట్ దివ్యదృష్టిరొసంగదే
    భగవద్గీత దృఢముపఱచి
ఏకైకమతకరంబెంత ప్రోక్తముతల్లి
    యుల విభీషణు తపంబాఫలింప్రు
మాయ వేనిన్నుఁ గెలిచెడి మాయ లెవరు
ధర్మదానపురి జగదంబ తతనితంబ
చకిత పాంథులచెట్ట సజ్జనులకట్ట
భక్తజనములగుడి వీరభద్రచౌడి. ॥౭౦

అవిరళపరంజ్యోతి యభినవచిదానంద
    అహామడాబాదర యభినిఁ దినుము
జగముకన్న వెయొందు జగముకన్న న్వరు
    ఐక్యసంధానబోధాభిధాన
ఉభయవేదాంత మతోర్త్మిత్తి ప్రకృతివె
    రుద్రలోక ధురీణరూఢిగాన
ఏకపాదవిభూతి యెట్టిదో తెలియదు
    చరణాభిధాన సంధానిధాన
నాదబిందుకళాతీత నాటకమువె
ధర్మదానపురి జగదంబ తతనితంబ
చకిత పాంథులచెట్ట సజ్జనులకట్ట
భక్తజనములగుడి వీరభద్రచౌడి. ॥౭

ఎండయుఁ గాలియు నేకమైపోయిన
    వనిత వారేమి కావలయునీకు
వానయు మంచును వడగండ్లఁ జేరిన
    వనిత వారేమి కావలయునీకు
మబ్బునుచినుకులు మఱియుమఱియు రాంగ
    వనిత వారేమి కావలయునీకు
చీకటీవెన్నెలల్చొట్టులఁ జేరిన
    వనిత వారేమి కావలయునీకు
చుక్కలను నేనునుందు మేనుందరాంగి
ధర్మవానపురి జగదంబ తతనితంబ
చకిత పాంథుల చెట్ట సజ్జనులకట్ట
భక్త జనములగుడి వీరభద్రచౌడి. ॥౮౮॥
అమితవిజ్ఞాన బ్రహ్మజ్ఞానదీపమా
    చతురగ్రస్థిత సాక్షీవీవె
చతురగ్రస్థిత సాక్షిప్రదీపమా
    కనుమలక్రింద తద్దినమువీవె
కనుమలయందున్న దినుసుల దీపమా
    ఛాయాపురమ్మున చదువువీవే
ఛాయాపురమునందు నందేలదీపమా
    స్తోత్యవిమలరమల సంగ్రహమ్ము
సర్వచైతన్యభూతాత్మా పాద్యాధీమహి
ధర్మవానపురి జగదంబ తతనితంబ
చకిత పాంథులచెట్ట సజ్జనులకట్ట
భక్త జనములగుడి వీరభద్రచౌడి. ॥౮॥

రామరావణయుద్ధ రామరావణయుద్ధ
రామరావణయుద్ధ రామరామ
రామరావణయుద్ధ రామరావణయుద్ధ
రామరావణయుద్ధ రామరామ
రామరావణయుద్ధ రామరావణయుద్ధ
రామరావణయుద్ధ రామరామ
రామరావణయుద్ధ రామరావణయుద్ధ
రామరావణయుద్ధ రామరామ
రాఘురమ రామ వేరమా · రామరామ
ధర్మదానపురి జగదంబ తతనితంబ
చకితపాంథులచెట్ట సజ్జనులకట్ట
భక్తజనములగుడి వీరభద్రచౌడి.
చిరుచాపతాంబూర స్లేటుపల్కయుం జేరి
యొక మూటలోపల నుండవలయు
తడకలుం ద్రాళ్ళునుం దట్టలునుం జేరి
యొక మూటలోపల నుండవలయు.
మంచులు జమ్మాను భావియునుం జేరి
యొక మూటలోపల నుండవలయు.
దేవుండుగుడియును దేవబ్రాహ్మణుండును
యొక మూటలోపల నుండవలయు.
ఆవలీవల చదువబడవృదువృంగనొ
ధర్మదానపురి జగదంబ తతనితంబ
చకితపాంథులచెట్ట సజ్జనులకట్ట
భక్తజనములగుడి వీరభద్రచౌడి.

పశ్చిమగోడకు పదిలముగాగను
    కూర్చొని కదలని గ్రుడ్డిదాన
పల్లకోరథము నోబండిగుఱ్ఱాలేకను
    గుడికట్టివచ్చితే కుంటిదాన
మూలగయనుదునర్గ మొలచెంగదే చెవి
    చెప్పిన నుండెలియని చెవిటిదాన
ముసిముసినవ్వుచు మోమురవాంచవు
    మూల్గునర్గ మూల్గవు మొద్దుదాన
కుంకుమపరాగశోణ వేగుణరహితవు
ధర్మదానపురి జగదంబ తత నితంబ
చకిత పాంథులచెట్ట సజ్జనులకట్ట
భక్తజనములగుడి వీరభద్రచౌడి. ॥౧॥

వెయికండ్లతల్లివే వేయుచేతులదాన
    వేయుముఖంబుల వెలయుదాన
వేయుమక్కురలునీవే స్వాంతమాతల్లి
    వేలవేసవిరెండు వేలచెవ్వుల
ఆర్వేలవేలసాహస్రపిపీలిక.
    వేఁగోట్లకోవెలవిహగవిహగ
వేలవేలకునుగద్వేలకుపోవకే
    భట్టిలుకలవు బంధరబంధత
దీప్తివోదీప్తిహాంతో దృప్యద్భుజ
ధర్మదానపురి జగదంబ తత నితంబ
చకిత పాంథులచెట్ట సజ్జనులకట్ట
భక్తజనములగుడి వీరభద్రచౌడి. ॥౨॥

బహువైభవసుభద్ర భద్రప్రదంతాపళ
కుంద విలాస ముకుందసీవి
లాసపద్యకసు విలాసశిరః కంప
కంపనాకంపనగాధచిత్ర
చిత్రభాను స్వభానుశీతాంశుక మయూఖ
యూఖసంచారపదోహామపద
పదపద్య గద్యప్రబంధబంధవరాట
రాష్ట్రి చింతనభృంగరాట్కళింగ
పదనిబద్ధనిగళ బాణబాణభాగ
ధర్మదానపురి జగదంబ తతనితంబ
చకితపాంథులచెట్ట సజ్జనులకట్ట
భక్తజనములగుడి వీరభద్రచౌడి. ॥౯౦॥

నిచ్చెనయు భవంతిఇచ్చ పాటికే
లొకమాటలోపల నుండవలయు
గూనును ముంతయు కోళ్ళ సిళ్ళులచిప్ప
లొకమాటలోపల నుండవలయు
రాట్నంబు రమణియు రమ్యమౌ గరిశయు
నొకమాటలోపల నుండవలయు
పిల్లియు మంచంబు భీమసేనుండును
నొకమాటలోపల నుండవలయు
కనుమ మధురి మధురిమ నాగరగడ్డము
ధర్మదానపురి జగదంబ తతనితంబ
చకితపాంథులచెట్ట సజ్జనులకట్ట
భక్తజనములగుడి వీరభద్రచౌడి ॥౯౧

తొమ్మిదినుతుల మొత్తమ్మె యీమహాత్మ్య
తమ్ముల నెఱుంగు నెత్తమ్ములందు
పఠియింతునా దివ్యపారాయణ పరాయ
ణా నాద నామ వినాదనాద
వేదాశ్రయాజాత వేదప్రసాద
జీవన జీవనా చింతదీర్చు
సోమకావ తెనన్న యియ్యవె చింతామణి
మంత్రతంత్ర విజ్ఞింత సేతు
అమితసర్వాశ్రయా శంభవా మహాత్మ
ధర్మదానపురి జగదంబ తతనితంబ
చకితపాంథుల చెట్టసజ్జనులకట్ట
భక్తజనములగుడి వీరభద్రచౌడి. ॥౯౨॥

కుత్సితహృదయ కుత్సలిత భిమర మంద
మతి హృద్గిరిశంబ శంబరకర
కుహక మనోద్రిభిద్గురుకోటి శతకోటి
మాయాధిషణ కంప్యమానస్వారు
బహుళగర్వాహార్య పర్వత శతశంబ
మదగంధమాదని భిధుర భిదుర
అజ్ఞాన ఘనదురాభ్యాసాచల కులిశ
మోహాభ్రమ్మగ్రావ భుఘూర్దిని
అమిత అవివేక శైలభస్మాభిరోకాగ్ని
ధర్మదానపురి జగదంబ తతనితంబ
చకితపాంథుల చెట్టసజ్జనులకట్ట.
భక్తజనములగుడి వీరభద్రచౌడి ॥౯

పరమపాషాణ బింబప్రియ చౌడాంబ
పరమ పాషాణ బింబప్రియమ
పరమపాషాణబింబప్రియచౌడాంబ
పరమపాషాణబింబప్రియమ
పరమపాషాణ బింబ్రపాయ చౌడాంబ
పరమ పాషాణ బింబ్రపాయమ
పరమపాషాణ బింబ్రపాయచౌడాంబ
పరమపాషాణ బింబ్రపాయమ
పరమపాషాణ పాషాణ పరమపుగదె
ధర్మదానపురి జగదంబ తత నితంబ
చరిత పాంథులచ్చెట్ట సజ్జనులకట్ట
భక్త జనముల గుడి వీరభద్రచౌడి ॥౯౮
కాకుల కపుల కుక్కల వేశ్యలం జేర్చి
యొకమాటలోపల నంచ శుభము
గంపల గాదెలఁ గడపలునుం జేర్చి
యొకమాటలోపల నుంచ శుభము
బిడ్డలఁజాపల బైరాగులఁగూర్చి
యొకమాటలోపల నుంచశుభము
చాటల బండ్లను బట్ట్వాడలం జేర్చి
యొకమాటలోపల నుంచశుభము
శుభములకు శుభముల భావె శుభశుభ శుభ
ధర్మదానపురి జగదంబ తతనితంబ
చరిత పాంథుల చెట్ట సజ్జనులకట్ట
భక్త జనములగుడి వీరభద్రచౌడి ॥౯౯

శ్రీమద్భరతఖండ సీమావధినిభుజా
    చక్రవర్తిగు జార్జిచక్రవర్తి
ఆశాంతదేశా సమాశాసనవిశాల
    చక్రవర్తి సెవంతుచక్రవర్తి
నవఖండమండలా నంతభీకరపర
    చక్రవర్తిగువిల్లు చక్రవర్తి
సమధిక ఎడ్వర్డు సదభిజాతనిశాత
    ఖడ్గధారాసమాక్రాంతాసులు
శ్రీమేరీ అలెగ్జాండరా శ్రీవిక్టోర్య
ధర్మదానపురి జగదంబ తతనితంబ
చకిత పాంథులచెట్టి సజ్జనులకట్ట
భక్తజనములగుడి వీరభద్రచౌడి. ౬॥

కురుపాటిబాలప్ప కురుపాటిబాలప్ప
    కురుపాటిబాలప్పకు జయశుభము
యేలూరుచెన్నప్ప యేలూరుచెన్నప్ప
    యేలూరుచెన్నప్ప కెనగుశుభము
రాయంకివెంకప్ప రాయంకివెంకప్ప
    రాయంకివెంకప్పం బ్రబలుశుభము
తవినేనిరంగప్ప తవినేనిరంగప్ప
    తవినేనిరంగప్పం దవులుశుభము
లింగుట్లకొండప్ప లింగుట్లకొండప్ప
    లింగుట్లకొండప్పకుం గలజయ
మంగళంబు అల్లురామయ్యకయ్యును॥ధర్మ॥ ॥౭
పొత్తూరుచిదబాలి పొత్తూరిచినబాలి

పాస్త్రారిబాలికిపోసగు శుభము
ములకలేటికెలప్ప ములకలేటికెలప్ప
ములకలేటికెలప్పఁ బొందుశుభము
దబ్బరనల్లప్ప దబ్బరనల్లప్ప
దబ్బరనల్లప్పఁ దవులుశుభము
యేలూరునర్సయ్య యేలూరుపుల్లయ్య
యేలూరువెంగన్న కెసగుజయము
ముండ్లపాటిచంద్రప్పకు బుధజయశుభ
ధర్మదానపురి జగదంబ తతనితంబ
చకితపాంథులచెట్ట సజ్జనులకట్ట
భక్తజనములగూడి వీరభద్రచౌడి. ॥౯౮॥
సర్వమంగళకునే సర్వమంగళములు
జయకునే జయశుభ జయశుభ జయ
కల్యాణికేనిత్య కళ్యాణములుభద్ర
మకు భద్రములు భవ్యమకు భవ్యము
భావుకకేసదా భావుకంబులువచ్చు
తోరణకేఁబచ్చ తోరణములు
హారతికేశుభ హారతి నిత్య స
త్యాభ్యుదయకును సత్యాభ్యుదయము
గనుముజంబులపాటి బుగ్గప్పవిజయ
ధర్మదానపురి జగదంబ తతనితంబ
చకిత పాంథులచెట్ట సజ్జనులకట్ట
భక్తజనములగుడి వీరభద్రచౌడి. ॥౯
శాలివాహనరాజ శకగతాబ్దంబులు

రాను రామాష్టక రాజసంఖ్య
నలరు విరోధికృ దాహ్వాయాబ్దంబున
ఆషాఢశుద్ధ ద్వయబుధదిన
పుష్యమీ నక్షత్ర పూర్ణ ప్రథమపాద
కన్యా హిమాంశుని కళల హోర
వ్యాఘాత మూడవ పాదంబు కొలవ
వాల్గవపాదము నడచుచుండ
సిద్ధయోగముకాదు సిద్ధభవిక
ధర్మదోనపురి జగదంబ తతనితంబ
చకిత పాంథులచెట్ట సజ్జనులకట్ట
భక్తజనములగుడి వీరభద్రచాడి. ॥౧౦౦౨॥

గురుడు ధ్వజాధ్యక్షుడయి గురుసంపదలొసంగ
భార్గవ బుధులు లాభమున నుండ
రవికర్మసాక్షి కర్మర రాజ్యముభరించి
యుద్యోగ యోగ భోగోన్నతులిడ
శని సేమగతుడయి సింహికేయుని గూడి
యజ్ఞంబు సేయఁగ నడుగమిర్థవ
అప్రాప్యవాజ్మాన సానంద చంద్రిక
లాభలాభాతీత లాభములిడ
మంగళుడు శుభమంగళ మంగళుండె
ధర్మద్రోవపురి జగదంబ తతనితంబ
చకిత పాంథులచెట్ట సజ్జనులకట్ట
భక్తజనములగుడి వీరభద్రచాడి. ॥౧౦౮౧

హారిశధల్కృతులు తోహారచరణములచే

సష్టోత్తరశతంబు లల్లినావు
కవిజనక్షుద్ర ముఖర నాటకంబుల
భాషాత్రయములందు బలికినావు
వాసవీచరితము బడబానలస్తుతి
చారుమతికిఁ బెండ్లిసల్పినావు
గాతియభేద్య రాఘవశతకంబును
రంగకందశతంబు వ్రాసినావు
ఆత్మకూరు సీతారాం బహదురుసభ
శేశిరెడ్డి లిఖించ ఘంటాశతకము
శ్రీనివాసునంకితముగాఁ జెప్పినావు
భద్రచౌడశతకవు. చిదంబరకవీంద్ర॥ ధర్మ ॥౧౦౨
భాషించితివియొక్క ప్రక్క తిక్కసఫక్క
సుభయవాగ్వైఖరు లొప్పుచుండ
అనితివి యొకవంక నలసాని పెద్దనా
మాత్యుంబుబోలె సమాసకముల
పచియించితివి భాగవతము పోతనవలె
యమకపు పదములత్యాయితముగ
రచియించితివి రామరాజభూషణుభంగి
రసపోష్య పద్యవర్గములొకదెస
అప్పయార్య వేంకటుభాతి నచట నచట
సల్పితివి బంధములను వాసవి చరిత్రను
సప్తకవిమిత్రుండని నిన్ను సన్నుతింతు
సరస బిరుదాంక వర చిదంబర కవీంద్ర.

సమాప్తము.

శ్రీ [illegible] గ్రంథమును [illegible]
[illegible], పోషకులు, చందాదారులును
[illegible]

| | | |
|---|---|---|
| [illegible] | [illegible] | రూపాయలు. |
| [illegible] | [illegible] | ,, |
| [illegible] | ౧ | ,, |
| [illegible] | ౧ | ,, |
| [illegible] నారాయణస్వామి | ౧ | ,, |
| [illegible] | ౧ | ,, |
| [illegible] | ౧ | ,, |
| [illegible] | ౧ | ,, |
| [illegible] | ౧ | ,, |
| [illegible] వెంకటస్వామి | ౧ | ,, |
| [illegible] సీతారామయ్య | [illegible] | ,, |
| [illegible] సుబ్బయ్య | ౧ | ,, |
| [illegible] నాగయ్య | ౧ | ,, |
| [illegible] | [illegible] | ,, |
| [illegible] | ౧ | ,, |
| [illegible] స్వామి | ౧ | ,, |
| [illegible] | ౧ | ,, |
| [illegible] సుబ్బయ్య | ౧ | ,, |
| R. L. Kanthiah | 1-0-0 | |
| [illegible] | ౮ అణాలు | |

[illegible] ౮ అణాలు. [illegible] ౪ అణాలు.
[illegible] గంగగాని హనుమంతయ్య [illegible] వెంకట

శ్రీ [illegible] గ్రంథమునకు [illegible]
సహాయకులు, పోషకులు, చందాదారులును

[illegible]

| | | |
|---|---|---|
| [illegible] | రూపాయలు. | |
| [illegible] | ౧ | ,, |
| [illegible] | ౧ | ,, |
| [illegible] గంగారెడ్డి | ౧ | ,, |
| [illegible] నారాయణస్వామి | | ,, |
| [illegible] రంగారెడ్డి | ౧ | ,, |
| [illegible] | ౧ | ,, |
| [illegible] | ౧ | ,, |
| [illegible] | ౧ | ,, |
| [illegible] వెంకటస్వామి | | ,, |
| [illegible] సీతారామయ్య | ౧ | ,, |
| [illegible] సుబ్బయ్య | ౧ | ,, |
| [illegible] నాగయ్య | ౧ | ,, |
| [illegible] | | ,, |
| [illegible] | ౧ | ,, |
| [illegible] వెంకటస్వామి | ౧ | ,, |
| [illegible] | ౧ | ,, |
| [illegible] సుబ్బయ్య | ౧ | ,, |
| R. L. Kanthiah | 1-0-0 | |
| [illegible] | ౮ అణాలు | |

[illegible] ౮ అణాలు. కంసాల పిచ్చన్న ౮ అణాలు. [illegible] గంగగాని హనుమంతయ్య [illegible] వెంకట [illegible] గారు ౧ రూపాయి.

౧౨౦(
శ్రీ. వీరభద్ర చౌదర్యోద్ధిత

13237

గుంటు ప్రెస్

శ్రీ వీరభద్ర చోడేశ్వర శతకము

13237